## ఆకట్టుకున్న కథక్ నృత్య రీతులు



నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

కొండాపూర్, అక్టోబర్ 5 : శిల్పారామంలో కొనసాగుతున్న గుజరాత్ ఉత్సవ్ మేళలో భాగంగా గురువారం పలువురు నృత్యకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో అలరించాయి. ప్రదర్శనల్లో యోగిని కార్నోర్కర్ తన శిష్య బృందంతో కలిసి ప్రదర్శించిన కథక్ నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. నృత్యకారులు గణేశ్ వందన, రామ శ్లోక, కృష్ణ రాస్, క్రిష్ వందన, తరణ, రాధా కృష్ణ హోరి, కృష్ణ భజన, గర్బ నృత్యరీతులను ప్రదర్శించారు. మేళాలో ఏర్పాటు చేసిన గుజరాత్ హస్త, చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు సందర్శకులు ఆసక్తి కనబరుస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.

## విశ్వైక భావనకు ప్రేరణే తులనాత్మక సాహిత్య అధ్యయనం

కొండాపూర్, అక్టోబర్ 5 : తులనాత్మక సాహిత్య అధ్యయనం వలన భిన్న భాషలలో గల సంస్కృతీ సంప్రదాయాలు తెలుస్తాయని, జీవన విధానంలోని నిమ్న, ఉన్నతులనేవి మనం సృష్టించుకున్నవే తప్ప శ్రేష్టత్వం ఒక ప్రాంతానికి లేదా దేశానికి చెందినది మాత్రమే కాదని గుర్తించి మనుషుల మధ్య విశ్వైక భావనకు దారితీస్తుందని హెచ్‌సీయూ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మౌలానా ఆజాద్ జాతీయ విశ్వవిద్యాలయం (మానూ)లో అధ్యాపకుల పునశ్చరణ తరగతులకు రిసోర్స్ పర్సన్‌గా అంతర్జాలం ద్వారా ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశ వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు చెందిన అధ్యాపకులు ఈ తరగతులకు హాజరయ్యారని, వారిని ఉద్దేశించి 'తులనాత్మక సాహిత్యం –తెలుగు సాహిత్య విమర్శ' అనే అంశంపై ప్రసంగించినట్లు తెలిపారు. స్థల, కాలాలకు అనుగుణంగా వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు పుట్టుకొస్తాయని, దేన్నీ తక్కువగా చూడకూడదనే అవగాహన కలగడం కూడా తులనాత్మక అధ్యయన ప్రధాన కారణమని అన్నారు. భారతీయ సాహిత్యంలోని వాల్మీకి రామాయణం, వ్యాసుని మహాభారతం, భాగవతం వంటివన్నీ భారతీయ భాషలలో అనుసృజన జచగడం వివిధ సంస్కృతుల మధ్య భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తించగలిగే అవకాశం తులనాత్మక అధ్యయం ద్వారానే సాధ్యామవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగేంద్ర, డాక్టర్ నిర్మల, డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మరమ్మతులు

కొండాపూర్, అక్టోబర్ 5 : కొత్తగూడ సబ్‌స్టేషన్ పరిధిలోని ఫీడర్ల మరమ్మతులు, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మల తొలగింపు పనుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు సిద్ధిక్‌నగర్, అంజయ్యనగర్ కమ్యూనిటీహాల్, అర్బన్ గ్రూప్ అపార్ట్‌మెంట్స్, మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు అంజయ్యనగర్, రోలింగ్ హిల్స్ విల్లాస్, వడ్డెర బస్తీ, రాజీవ్‌నగర్ కాలనీల్లో, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 వరకు గౌతమీ సొసైటీలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్ల తెలిపారు.



కళాశాలలో స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

## స్వచ్ఛతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 5:** స్వచ్ఛతపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సీ.వీ కృష్ణారెడ్డి సూచించారు. మండల పరిధి చౌదరిగూడలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన శ్రమదాన్ ఫర్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కళాశాల ఆవరణతో పాటు చుట్టు పక్కల శ్రమదానం చేసి శుభ్ర పరిచారు. కార్యక్రమంలో అయా విభాగాల డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదోళ్లకు అండ కేసీఆర్ ప్రభుత్వం

**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 5:** పేదోళ్ల ప్రభుత్వం మన కేసీఆర్ ప్రభుత్వమని చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీలలో గురువారం జరిగిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి చంద్రారెడ్డి ముఖ్య అథితిగా విచ్చేసి మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్‌కుమార్, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు, కో– ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో తిరుగులేదు

- **కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి డివిజన్లలో రూ.6.97 కోట్లతో అభివృద్ధి పనులు**
- **శంకుస్థాపనలు చేసిన ప్రభుత్వ విప్ గాంధీ**



గచ్చిబౌలిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న విప్ గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయిబాబా

కొండాపూర్, అక్టోబర్ 5 : అభివృద్ధి, సంక్షేమాల కల్పనలో శేరిలింగంపల్లి నియోజకవర్గం మెరుగైన స్థితిలో ఉందని ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గురువారం ఆయన శేరిలింగంపల్లి సర్కిల్ –20 పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు రూ. 6.97 కోట్ల నిధులతో స్థానిక కార్పొరేటర్లు హమీద్ పటేల్, గంగాధర్‌రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సాయిబాబాలతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా విప్ గాంధీ మాట్లాడుతూ... మౌళిక సదుపాయాల కల్పనలో తెలంగాణ ప్రభుత్వం మెరుగైన స్థానంలో ఉందని, అభివృద్ధి, సంక్షేమాల విషయంలో రాజీ పడకుండా ముందుకు సాగుతున్నామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విషయాలలో ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీలు, మంచినీరు, విద్యుత్, వీధి దీపాల సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు నిరంతరాయంగా పోరాడతున్నామన్నారు. ప్రతి కాలనీ, బస్తీల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డీఈ విశాలాక్షి, ఏఈ సునీల్, బీఆర్ఎస్ నాయకులు ఉరిటి వెంకట్రావు, శ్రీనివాస్ యాదవ్, ఈ రామేశ్వరమ్మ రెడ్డి, గణపతి, తిరుపతిరెడ్డి, చెన్నంరాజు, గణేష్ ముదిరాజ్, రమేష్, తిరుపతి, మల్లేష్, సునీత, రాణి, రవి శంకర్, తిరుమలేష్, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### కొండాపూర్‌లో ప్రారంభించిన పనులు..

**విఠల్‌రావునగర్‌లో రూ. 40లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**శ్రీరాంనగర్ ఏ బ్లాక్‌లో రూ. 18లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**రాజరాజేశ్వరీ కాలనీలో రూ. 44లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**ప్రేమ్‌నగర్ ఏ బ్లాక్‌లో రూ.86లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**ప్రేమ్‌నగర్ బీ బ్లాక్‌లో రూ. 31లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**

### గచ్చిబౌలిలో ప్రారంభించిన పనులు...

**గుల్మోహర్ కాలనీలో రూ. 30లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**నేతాజీనగర్ కాలనీలో రూ. 30లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**గోపన్‌పల్లి విలేజ్‌లో రూ. 30లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**టీఎన్‌జీఓస్ కాలనీలో రూ. 100లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**నానక్‌రాంగూడ, లోథాబస్తీల్లో రూ.68 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**రాయదుర్గంలోని గోరెంక బస్తీలో రూ. 100లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**

### శేరిలింగంపల్లిలో ప్రారంభించిన పనులు..

**లింగంపల్లి విలేజ్, తారానగర్ ముస్లీం బస్తీ కాలనీలో రూ. 50లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**గోపినగర్, నెహ్రూనగర్ కాలనీల్లో రూ. 70లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**సుదర్శన్‌నగర్ కాలనీలో రూ. 30లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**
**ఇందిరానగర్ కాలనీలో రూ. 30లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం**



కొండాపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న విప్ గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న విప్ గాంధీ, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్

# గేటెడ్‌లను మించి 'డబుల్' సౌకర్యాలు

**1819 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన విప్ గాంధీ**



నియోజకవర్గ లబ్ధిదారుకు డబుల్ బెడ్ రూం ఇంటి కేటాయింపు పత్రాన్ని అందిస్తున్న విప్ గాంధీ

మియాపూర్, అక్టోబర్ 5 : నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తున్న సీఎం కేసీఆర్‌కు పేదల సంపూర్ణ ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయని విప్ అరెకపూడి గాంధీ అన్నారు. డబుల్ బెడ్ రూం నివాసాల వద్ద కోట్లాది నిధులతో గేటెడ్ తరహాలో పూర్తి స్థాయి సౌకర్యాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మూడో విడత డబుల్ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులకు కొల్లూరులో గురువారం ఇంటి కేటాయింపు పత్రాలను అధికారులతో కలిసి విప్ గాంధీ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు విడతలుగా నియోజకవర్గంలో 2819 నిరుపేద లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించామన్నారు. కేవలం దరఖాస్తుతో పేదరికం అర్హతగా మానవ ప్రమేయం లేకుండా సాంకేతికతతో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా చేపట్టామన్నారు. స్థలాలు, ఇండ్ల ధరలు విపరీతంగా పెరిగిన తరుణంలో నిరుపేదలకు పైసా ఖర్చు లేకుండా లక్షల విలువైన సొంత ఇంటిని సీఎం కేసీఆర్ బహుమతిగా అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, అధికారులు, పార్టీ నేతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి..**

మియాపూర్, అక్టోబర్ 5 : శాంతి భద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతో దోహదపడతాయని విప్ అరెకపూడి గాంధీ అన్నారు. ప్రతి కాలనీలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీసుల శాఖ కాలనీ సంక్షేమ సంఘాలు వాటి ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలన్నారు. హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ హిల్స్ కాలనీలో రూ.7 లక్షల నిధులతో కాలనీ సంఘం ఏర్పాటు చేసుకున్న 64 సీసీ కెమెరాలను కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, సీఐ వెంకటేశ్, ఎస్ఐ మౌనికలతో కలిసి విప్ గాంధీ గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు తన నిధుల నుంచి రూ.కోటి కేటాయించానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## దశలవారీగా మున్సిపాలిటీ అభివృద్ధి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి, కౌన్సిలర్ జాకట దేవరాజ్

**మేడ్చల్, అక్టోబర్ 5:** దశల వారీగా మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామని చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో రూ.20లక్షలతో సీసీ రోడ్డు, రూ.20 లక్షలతో నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు, బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, సాయిలు, శ్రీకాంత్, సాయిప్రసాద్, దర్శనాల శాంతి, రవీందర్, కృష్ణ, ప్రశాంత్, శ్రీను, జాన్సన్, బాగయ్య, భాస్కర్, నర్సింఘ్, బాలేశ్, సంతోష్ తదితరలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో అభివృద్ధి పనులు

**బోడుప్పల్, అక్టోబర్5:** ఇటీవల బోడుప్పల్ పరిధిలోని ముస్లింల ఖబరిస్థాన్‌లో నీటి సమస్యను స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి మంత్రి వెంటనే బోరుకు కావాల్సిన నిధులను మంజూరు చేయడంతో గురువారం మంద సంజీవరెడ్డి మంత్రిని ఆదేశాల మేరకు బోరు వేయించారు. ఇందుకు ముస్లింల తరుపున మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్ సీసా వెంకటేశ్‌గౌడ్, తజావుద్దీన్, ఆలీం మీరావలి,అబ్దుల్‌రజాక్, ఎండిగౌస్ అఖిల్, అబ్దుల్ హమీద్, హుస్సెన్, ముస్లిం సంఘం సభ్యులు పాల్గొన్నారు.